# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



వివరాలు మొయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 05 సెప్టెంబరు, 2024 | పేజీలు : 05



# శాంతించిన కృష్ణమ్మ

### * తగ్గిన ఇన్‌ఫ్లో...మొత్తం గేట్లు మూసివేత..

**ప్రజాపక్షం/నందికొండ :** నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు సోమవారం శ్రీశైలం నుంచి వస్తున్న వరద ప్రవాహం బాగా తగ్గిపోవడంతో ప్రాజెక్ట్ మొత్తం గేట్లు అధికారులు బుధవారం మధ్యాహ్నం12 గంటలకు మూసివేశారు. బుధవారం ఉదయానికి 3లక్షలకు పైగా ఉన్న ఇన్ ఫ్లో అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకకు 183000 క్యూసెక్కులుగా ఉండటంతో గేట్లు మొత్తం మూసివేశారు.సాయంత్రం 6 గంటలకు ఇదే వరద ప్రవాహం బాగా తగ్గి 39694 క్యూసెక్కులకు చేరుకుంది. ప్రాజెక్ట్ గరిష్ట నీటిమట్టం 590 అడుగులకు 586.80అడుగులుగాఉండి నీటి నిలువ సామర్థం 312.0450 టీఎంసీలకు 304.8640 టీఎంసీలుగా ఉండటంతో వస్తున్న ఇన్ ఫ్లో ప్రాజెక్ట్ గరిష్ట నీటిమట్టానికి చేరుకోవడాని సరిపోతుందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు . ఒకవేళ ప్రాజెక్ట్ కు మళ్లీ ఎగువనుంచి ఏమైనా వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉంటే ప్రాజెక్టు గేట్లు మళ్లీ తెరిచే అవకాశం ఉందని వారు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29516 క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 7778క్యూసెక్కులు ఎస్ఎల్బిసి ఎమ్మార్పీ ద్వారా1800 క్యూసెక్కులు లో లెవెల్ కెనాల్ వరద కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎడమ కాలువ ద్వారా ఎటువంటి నీటి విడుదల కొనసాగడం లేదు.

# మట్టి గణనాథులను పూజించాలి

### ఎంఎల్‌ఏ బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని మునిసిపాలిటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఏ బాలునాయక్ హాజరై గణపతి విగ్రహాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని ప్రతి ఒక్కరు మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కమీషనర్ భాస్కర్‌రెడ్డి, డిఎస్పి గిరిబాబు, ఆర్డివో శ్రీరాములు, తహాశీల్దార్ సంతోష్‌కిరణ్, కౌన్సిలర్లు సైదులు, మల్లీశ్వరి, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, గోవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం

### పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/యాదాద్రి:**పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే తెలిపారు. బుధవారం కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి ఆధ్వర్యంలో మట్టి గణపతులనే పూజిద్దాం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి గణపతి విగ్రహాలపై అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగా ఎనిమిది అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణంపై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పీసీబీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ డాక్టర్ బి.సంగీత, అసిస్టెంట్ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రామ కృష్ణ, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజులు రెడ్డి, జిల్లా పంచాయత్ అధికారి సునంద, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వరరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# చోరీ కేసులో ఇద్దరు దొంగల అరెస్టు



### రూ.5.44లక్షల సొత్తు స్వాధీనం

### విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** చైన్ స్నాచింగ్, మోటార్ సైకిళ్ళ చోరీ కేసులో ఇద్దరు దొంగలను తిరుమలగిరి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి రూ. 5లక్షల 44వేల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులకు సంబంధించిన వివరాలను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. తిరుమలగిరి ఎస్ సురేష్ తమ సిబ్బందితో కలిసి ఉదయం 6 గంటలకు తిరుమలగిరి ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ ఎపి 29బిక్యూ 6328పై అనుమానస్పదంగా అడ్డగూడురు వైపు నుండి సూర్యాపేట రూట్‌కు వెళ్తుండగా పోలీసులు వారిని ఆపగా గమనించి పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించగా తుంగతుర్తి మండలం గానుగుబండకు చెందిన పోలేపాక రమేష్, అర్వపల్లి మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జీడిజెడ్డి నరేష్‌లుగా గుర్తించారు. పోలేపాక రమేష్‌పై గతంలో 16కేసులు డిటెక్టివ్ చేశారు. ఈకేసులు కాగా గతంలో మరో 12 కేసులు ఉన్నాయి. 2020 ఆగస్టు నెలలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిపల్లిహరిచంద్రతండ మార్గమధ్యలో నడుచుకుంటూ వెళ్తున్న తరువాయి 5లో

# బాధితులను ఆదుకుంటాం

### - ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

### - వరదలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కోదాడ :** ప్రకృతి వైపరిత్యంతో భారీ వర్షాలతో వచ్చిన వరదల వలన నష్టపోయిన ప్రజలను ఆదుకుంటామని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. భారీ వర్షాల కారణంగా మున్సిపాలిటిలోని 34వ వార్డులో మృతి చెందిన నాగం మురళీకృష్ణ సతీమణి నాగం రోజాకు, 31వ వార్డుకు చెందిన యరమళ్ల వెంకటేశ్వర్లు సతీమణి ఈశ్వరమ్మకు చెరో ఐదులక్షల రూపాయల చెక్కులను ఆమె జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ కలసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుటుంబ పెద్ద వరదలతో మరణించడం దురదృష్టకరమన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అంతక తరువాయి 5లో



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తఫాన్ ప్రభావంతో నివాస ప్రాంతాల్లో వరదనీరు నిలిచిపోవడంతో అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రభలకుండా రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విష జ్వరాలు, అంటు వ్యాధుల నివారణకు వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులతో పాటు మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రోగాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరిన ప్రజలను విపరీతంగా డబ్బులు గుంజూతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, కోడి ఎల్లయ్య పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకు సన్మానం



**ప్రజాపక్షం/బొమ్మలరామారం:** బొమ్మలరామారం మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన బుగ్గ శ్రీశైలం యాదవ్‌ను బుధవారం మండల యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు కూకుట్ల ఈశ్వర్ యాదవ్, విద్యావంతుల ఐక్యవేదిక మండల అధ్యక్షులు ఈటబొయిన బాలకృష్ణ యాదవ్, బాలనరసింహ్మ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ నూతన ఎస్సైగా వి.యుగేందర్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా పోచారం ఐటి కార్డార్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ డి.మహేందర్ లాల్ ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకొని పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామానికి చెందిన నారిమళ్ళ యాదయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడికి భార్య వెంకటమ్మతోపాటు ముగ్గురు చిన్నారులు ఉన్నారు. దీంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజ్జిని నరేందర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం మృతుడి కుంటుంబాన్ని పరామర్శించి, పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. అదే విధంగా క్వింటల్ బియ్యాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగమళ్ళ గిరిసేట్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికపరమైన భద్రత చేకూర్చడమే ప్రధాన లక్ష్యం




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పేదల జీవనోపాదులను మెరుగు పర్చడం కూలీల కుటుంబాలకు ఆర్థిక పరమైన భద్రత చేకూర్చడం ప్రధాన ఉద్దేశమని అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి సురేష్ తెలిపారు.ఉపాధి హామీ పథకం లో కూలీలుగా 100 రోజు లు పూర్తి చేసుకున్న కుటుంబాలలోని అర్హత కలిగిన అభ్యర్థులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ స్టేట్ బాంక్ ఆఫ్ ఇండి యా రూరల్ పేమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో దంతూరు గ్రామంలో నిర్వహిస్తున్న పాడిపశుపోషణ 10 రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా 5వ రోజు బుధవారం శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హా జరై లబ్ధిదారులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ లో పని చేస్తూ 100 రోజులు పూర్తి చేసుకున్న కూలీ కుటుంబాలకు ఉన్నతి కార్యక్రమం ద్వారా స్వయం ఉపాధి కల్పించడం జరుగు తుందని తెలిపారు.అలాగే కేవలం కూలీ పనుల మీదనే ఆధార పడకుండా ఈ శిక్షణ ద్వారా నైపుణ్యాన్ని పెంపొందిం చుకుని స్వయం ఉపాధి ద్వారా మరింత ఆదాయాన్ని పెంపొందించుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఆర్ఎస్ఇ టిఐ డెరైక్టర్ రఘుపతి మాట్లాడుతూ ఈ శిక్షణా పూర్తి అయిన అభ్యర్థులకు ఎస్బిఐ, స్త్రీ నిధి ద్వారా రుణ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అర్ భాస్కర్ వెటర్నరీ డాక్టర్ చంద్రారెడ్డి జాబ్స్ ఏపీయం రాజు, ఏపీఓ కృష్ణమూర్తి, ఏపీయం నీరజ, కో ఆర్డినేటర్ వాల్య నాయక్, గ్రామ కార్యదర్శి మాధురి, సిసీ కల్పన, ఫీల్ అసిస్టెంట్ శ్రీశైలం, జే ఆర్పి పద్మ, దంతూరు, వంక మామిడి మరియు దర్మారెడ్డి పల్లి గ్రామ ఉన్నతి శిక్షణా అభర్థులు పాల్గొన్నారు.

## గ్రామానికి రాకపోకలకు అంతరాయం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** గత నాలుగు రోజులుగా హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ వాటర్ పెరగడంతో చిట్యాల నుంచి భువనగిరికి వెళ్లే రోడ్డులో ఇంద్రపాలనగరం వద్ద రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు మొత్తం కొట్టుకపోగా జేసీబీ సహాయంతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య చర్యలు చేపట్టారు.

## చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడుగా రాపోలు వెంకటేశం



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడుగా రాపోలు వెంకటేశం బుధవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపికైనట్లు పద్మశాలి సంఘం నాయకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా తిరందాసు శ్రీను, ఉపాధ్యక్షుడుగా జూలూరు వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా దుస్స గణేష్, కోశాధికారిగా వర్కాల విజయ్‌లను కార్మిక సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాపోలు వెంకటేశం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పద్మశాలీ పెద్దలకు ,కార్మికులకు , సంఘం అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం బిక్షమయ్య, కోమటి వీరేశం , ప్రసన్న, రావిరాల నగేష్, వెంకటేశం ,ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో శునకాల బెడద..హడలి పోతున్న రోగులు..



**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలో ఉన్న ప్రభుత్వ కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం తేటతెల్లమవుతుంది.ఆసుపత్రి ఆవరణలో వీధికుక్కలు తమ ఇష్టారాజ్యంగా సంచరిస్తూ ఉంటే ఆసుపత్రి అధికారులు సిబ్బంది చూసి చూడనట్టు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది.ఆసుపత్రి ఆవరణలో పశువులు, కుక్కలు, జంతువులు, క్రిమికీటకాలు, విష సర్పాలు, పందికొక్కులు, దోమలు, బొద్దింకలు, ఎలుకలు రాకుండా నివారించడానికి నెలకు లక్షలాది రూపాయలను వెచ్చించి కాంట్రాక్టు ఇవ్వడం జరుగుతుంది.కాంట్రాక్టు తీసుకున్నవారు, వారి సిబ్బంది ఎక్కడ పనిచేస్తున్నారో ఎవ్వరికీ తెలియదు.దీనికి అధికారుల నిర్లక్ష్యమో,ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో తెలియడం లేదు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి భవిష్యత్తులో కుక్కకాటు ద్వారా ఎటువంటి ఘోరాలు జరగకుండా కుక్కలను కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని స్థానికులు, రోగులు కోరుతున్నారు.

## ఘనంగా పోషణ మాసం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో, కొల్‌ముంతలు పహాడ్, కింది తండా అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంను అంగన్‌వాడీ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో సరళ మాట్లాడుతూ మొలకెత్తిన గింజలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, క్యారెట్లు, కూరగాయాల్లో ఎక్కువ పోషకాలు ఉంటాయని గర్భిణిలు, బాలింతలు తీసుకోవాలని అన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు బాలాంమృతం ప్లస్ పెట్టవలసిందిగా అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల, గుండాల వరలక్ష్మీ , అంగన్‌వాడీ టీచర్లు శోభ, జ్యోతి, మాణిక్యమ్మ, వెంకటమ్మ, ఆయా పద్మ, గర్భిణిలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రతి ఒక్కరు వినాయక గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని సూర్యాపేట డిఎస్‌పి రవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డిఎస్‌పి కార్యాలయంలో మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ముద్రించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతులను పూజిస్తే పర్యావరణంతో పాటు చెరువులలో స్వచ్ఛతను కాపాడవచ్చని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాల వినియోగంతో చెరువుల్లో నీటి కాలుష్యం జరిగి జలచరాలు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రజలు, భక్తులు తమ భక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిపాటి సైదులు, గురువయ్య, డిఎస్‌పి కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## జిట్టా బాలకృష్ణారెడ్డి త్వరగా కోలుకోవాలని పాదయాత్ర




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని కోరుతూ బుధవారం ఆయన అభిమానులు బసవేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేసారు. పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ పడమటి సోమారం లింగ బసవేశ్వర స్వామి దేవాలయం వరకు చేరుకొని అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పూర్తి ఆరోగ్యంతో బయట పడాలని విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పోచంపల్లి మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డిలు పాదయాత్రను ప్రారంభించారు. పోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కర్నాటి అంజమ్మ, బిజెపి నాయకులు చిక్క కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు నోముల ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన ఎండి.ఇమాంబి అనారోగ్య కారణంగా మృతి చెందింది. ఈ మేరకు బుధవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తనవంతు సహాయంగా రూ.5000 ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన అవనిగంటి గోపాల్ మృతిచెందగా విషయం తెలుసుకున్న వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి ద్వారా గోపాల్ కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబాన్ని ఆదుకుంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పున్నా వెంకటేశం, పిట్ట మహేందర్‌రెడ్డి, ఎడ్ల నరేందర్‌రెడివ్ద, ఆమనగంటి మల్లేష్, ఆమనగంటి భిక్షం, ఎడ్ల కృష్ణారెడ్డి, మంగ శ్రీశైలం, నరసింహా, ఈసం ప్రబాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిశు మరణాలు తగ్గించాలంటే తల్లిపాలు పట్టించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రభుత్వ ఆసుపత్రిలోని మాత శిశు సంరక్షణ కేంద్రం లో తల్లి పాల ప్రాముఖ్యత ను తెలియజేసే బిడ్డకు పాలిస్తున్న తల్లి విగ్రహాన్ని బుధవారం ఎస్ఎన్‌సియు నోడల్ అధికారి డాక్టర్ దామెర యాదయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి విగ్రహం ఆవిష్కరణ ద్వారా ప్రపంచం లోని అందరు తల్లులకు గుర్తింపు గౌరవం దక్కిందని బిడ్డకు పాలిచ్చే తల్లులకు తల్లిపాల పై అవగాహణ పెరుగుతుందని అన్నారు.నవజాత శిశు మరణాలు తగ్గించాలంటే పుట్టిన అర గంట లోపే తల్లిపాలు పట్టించాలని అమ్మ పాలు అమృతం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కట్టా జయప్రకాశ్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఓగా వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా గూడ వెంకటేశ్వర్లు బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు.గతంలో వీరు2021 నుండి ఫిబ్రవరి 2024 వరకు సూర్యాపేట జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పనిచేశారు.2024 ఫిబ్రవరి నుండి ఆగస్టు వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పని చేస్తూ నల్లగొండ జిల్లాకు బదిలీపై వచ్చి బుధవారం సిపిఓగా పూర్తి అధనపు బాధ్యతలను చేపట్టారు.

## పిల్లలకు పోషకాహారం అందించాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** తీవ్ర పోషణ లోపం, తక్కువ బరువు ఉన్న పిల్లలను గుర్తించి వారికి పోషకాహారం అందించాలని సీడీపీవో మమత అన్నారు. బుధవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఆలగడప అంగన్‌వాడి కేంద్రాన్ని ఆమె సందర్శించి ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. పుట్టిన వెంటనే తల్లి బిడ్డకు ముర్రుపాలు తాగించినట్లయితే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ మణెమ్మ, యాప్రద్యుమా, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కవిత తదితరులు ఉన్నారు.

## గురుకులాల్లో గెస్ట్, పార్ట్ టైం ఉద్యోగులను కొనసాగించాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రాష్ట్రంలో గురుకులాల్లో పని చేస్తున్న గెస్ట్, పార్ట్ టైం ఉద్యోగులను కొనసాగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పాత వారిని తొలగించి కొత్త వారిని తీసుకోవడంలో ఆంతర్యమేంటన్నారు. ఏండ్ల తరబడి అన్ని గురుకులాల్లో పాతవారు బోదిస్తుంటే మళ్లీ కొత్తవారికి డెమోలు నిర్వహించి రిక్రూట్ చేసుకునే వరకు కాలం వృధా అయి విద్యార్థులు నష్టపోతారన్నారు. పేద విద్యార్థులు చదువుకుంటున్న గురుకులాల్లో బోధించే ఉద్యోగులను తొలగించడం వల్ల విద్యార్థుల చదువుపైన ఆటంకాలు ఏర్పడుతాయన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వారినే కొసాగించాలని ఆయన కోరారు.

# ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో కళావేదికలపై కళారూపాలు ప్రదర్శించి ప్రజలను చైతన్యం చేసిన ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని తెలంగాణ కళా వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు ప్రభుత్వాని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సమావేశం స్థానిక అంబేద్కర్ స్ఫూర్తి భవనం లో బుధవారం నిర్వహించారు.ఈసందర్భంగా సినియర్ కళాకారులూ నకిరేకంటి కిరణ్ కుమార్,ఆనోజు వెంకటేశం లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాడినా కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కళాకారులను మోసం చేసిన కె సి ఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ పార్టీ రేవంత్ ప్రజాపాలన రావడం కోసం ఎంతో శ్రమించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలోనైనా తమకు న్యాయం చెయ్యాలని, సంస్కృతిక సారథి లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు ఈ సమావేశంలో జువాజీ ప్రవీణ్, కోడి భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకులాలను అణగతొక్కే ప్రయత్నంలో కాంగ్రెస్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సోషల్ వెల్ఫేర్ గురుకులాలను అడుక్కుతొక్కే ప్రయత్నంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో వరుసగా ఉపాధ్యాయుల తొలగింపు పై విద్యార్థుల తల్లిదండ్రులు స్వేరోస్ నెట్వర్క్ నాయకులు తీవ్ర వ్యతిరేకతతోఉన్నారని స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బొజ్జ పాండు తెలిపారు. బుధవారంనల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాండు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో కార్పొరేట్ విద్యా వ్యవస్థకు దీటుగా నడుస్తున్న సి ఓ ఈ గురుకులాల్లోని సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ ని అదేవిధంగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగింపు ఎస్జిటి ల తొలగింపు ఇలా అనేక రకాల పోస్టులను తొలగించి గురుకులాలను తీసెయ్యాలానే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. గురుకుల తల్లిదండ్రుల పట్ల సెక్రటరీ అలుగు వర్షిని వ్యవహరిస్తున్న తీరు హెయమైన చర్యఅన్నారు. గురుకుల వ్యవస్థలు తొలగించిన ఉపాధ్యాయులను వెంటనే నియమించి తగిన బడ్జెట్ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్ సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ ,స్వేరోస్ రాష్ట్ర కో కన్వినర్ అనుముల సురేష్,జిల్లా జనరల్ సెక్రటరీ చిన్నపాక రాజశేఖర్, గుర్రాల యాదమ్మ, ఆరెకంటి నర్సింహా, మాధగోని శ్రీదేవీ, వొంపు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటకు నష్టపరిహారం అందించాలి



**ప్రజాపక్షం/వేములపల్లి:** అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో అకాల వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను బుధవారం ఆయన కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ లతో కలిసి పరిశీలించారు.అనంతరం మీడియాతో ఆయన నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని అన్నారు.జిల్లాలో సుమారు 800 ఎకరాల లో పంట పొలాలు నష్టం జరిగిందని రానున్న వర్షాలను విపత్తులను దృష్టిలో పెట్టుకొని పరిపాలించడంలో ముందు చూపు లేకపోవడమే దీనంతటికి కారణం అని అన్నారు.వందల ఎకరాలలో వరద ప్రవాహానికి కొట్టుకు వచ్చిన ఇసుక దిబ్బలు పంట పొలాలలో పేరుకుపోయాయని అధికారులు దానిని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి హనుమంత్ రెడ్డి బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి,నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్విజ్ పోటీలు



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ స్థాపించి 90 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో డిగ్రీ అభ్యసిస్తున్న 25 సంవత్సరాల లోపు విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం ఎస్ గోమతి తెలియజేశారు. కార్యక్రమ పోస్టర్ను రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి,ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డిలతో కలిసి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించనున్న క్విజ్ పోటీలలో ఇద్దరేసి విద్యార్థులు ఒక జట్టుగా పాల్గొనవచ్చునని, ఒక కళాశాల నుండి ఎన్ని జట్లైనా సరే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుసిసిబిఎం కళాశాల ప్రిన్సిపాల్ మారం వెంకట రమణారెడ్డి,కె ప్రేమ్ సాగర్, పిఆర్ఓ లక్ష్మల్ల మధు,ఆర్బిఐ డిస్ట్రిక్ట్ మేనేజర్ టి. శ్రామిక్, ఎస్బిఐ అనేపర్తి బ్రాంచ్ మేనేజర్ రమ్య పాల్గొన్నారు.

## నివాళులు అర్పిస్తున్న దృశ్యం



**ప్రజాపక్షం/చింతపల్లి :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సహాయ కార్యదర్శి పల్లపు లక్ష్మయ్య తండ్రి పల్లపు జంగయ్య మృతి బాధాకరమని మునుగోడు మాజీ ఎంఎల్ఏ ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు పల్లపు జంగయ్య బుధవారం మృతి చెందారు. ఆయన పార్థీవ దేహానికి సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిరావు పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుబూతిని తెలిపారు. యాదగిరిరావు లక్ష్మయ్యను ఓదార్చి ఆయన కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**ప్రజాపక్షం/వేములపల్లి:** పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసర ప్రాంతాలలో లార్వా ఎదుగుదలను నియంత్రించాలని డిఎంహెచ్ఓ శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని శెట్టిపాలెం గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు గ్రామంలో డెంగ్యూతో బాధపడుతున్న వ్యక్తిని పరిశీలించి ఇంటి పరిసర ప్రాంతాల్లో పొదిగి ఉన్న లార్వాను ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మెల్యే సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు.ఆయన వెంట మండల వైద్యాధికారులు ఉన్నారు.

## మహిళలు, గర్భిణీలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళలు, గర్భిణీలు, పిల్లలు ప్రతి ఒక్కరు పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్, 40 కౌన్సిలర్ బొడ్డుపల్లి లక్ష్మి అన్నారు. బుధవారం నల్గొండ పట్టణంలోని 40 వ వార్డు దయానందనగర్ అంగన్వాడి సెంటర్ లో నిర్వహించిన పోషకాహార వారోత్సవాలకు ఆమె హాజరై మాట్లాడారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరి అని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. మంచి ఆహారం తీసుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు గర్భిణులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్ ఏఎన్ఎం ఎన్. శిరీష, అంగన్వాడి టీచర్లు యాదమ్మ, సరోజిని, వినోద, ఆయాలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.

## వృద్ధురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని 26వ వార్డులో కాల్వకట్టపై నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధారాలు జి.లక్ష్మమ్మ ఇల్లు కూలిపోవడం జరిగింది.బుధవారం జనసేన పార్టీ నాయకులు బాధితురాలి ఇంటిని పరిశీలించి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అదేశాల మేరకు జనసేన పార్టీ తరఫున ఆ పార్టీ నాయకులు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు.కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గాజనబోయిన సైదులు,మట్టయ్య,శివ యాదవ్, మనోజ్‌కుమార్,భరత్,షేక్ హసన్ మియా,గునగంటి నాగరాజు,అల్లావుద్దీన్, మహేష్, నాగరాజు,సత్య నారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా మిర్యాల రమేష్



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో అధ్యాపకుడుగా విధులు నిర్వహిస్థుడైనా మిరియాల రమేష్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును ప్రకటించింది. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో పలు శాఖలో విశేషమైన సేవలు అందించిన రమేష్ కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రకటించడం పట్ల అధికారులు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ గా, బిజినెస్ మేనేజ్మెంట్ విబాగాధిపతిగా, పరీక్షల నియంత్రణ అధికారిగా, హాస్టల్స్ డైరెక్టర్ గా ప్రస్తుతం ఇంటర్నల్ క్వాలిటీ అస్సూరెన్సు సెల్ డైరెక్టర్ గా ఆయన వ్యవహరిస్తున్నారు. నల్లగొండ వాస్తవ్యుడైనా రమేష్ ప్రాథమిక విద్యను నల్లగొండ నాగార్జునసాగర్ లో అభ్యసించి అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పీహెచ్డీలు పూర్తి చేసి, శ్రీ రామానంద తీర్థ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకునిగా అనంతరం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో సహా ఆచార్యులుగా ఎంపికయ్యారు. తమ సహచరునికి అత్యంత విలువైన గుర్తింపు లభించడం పట్ల సహధ్యాపకులు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, రమణారెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మీ పథకం పేదలకు వరం



**ప్రజాపక్షం/దేవరకొండ:** కళ్యాణ లక్ష్మీ పథకం పేదింటి ఆడపడుచులకు వరం అని ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన 37 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీ పథకాలతో పేదలకు మరింత సహాయం చేకూరుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్యయాదవ్, గోవర్ధన్, సతీష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో రౌడీ షీటర్లు బైండోవర్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** గణేష్ నవరాత్రుల దృష్ట్యా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా కొండమల్లేపల్లిలో ఏడుగురు రౌడీ షీటర్లకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం తహశీల్దార్ ఎదుట బుధవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కల్పించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రౌడీ షీటర్లను హెచ్చరించారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం పరిహారం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం పంట నష్టాన్ని అంచన వేసి ప్రతి రైతును ఆదుకోవాలన్నారు. వర్షాభావంతో ఇండ్లు కూలీపోయిన వారికి ఇందీరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. భారీ వర్షాలతో అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రభలకుండా వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## పారిశుద్ధ్యం పనులు ముమ్మరం చేయాలి



**ప్రజాపక్షం/కోదాడః** పట్టణంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అధికారులను కోరారు. బుధవారం పట్టణంలో నెలకొన్న సమస్యలపై ఆర్డీవో కార్యాలయంలో ఆయన వినతిపత్రాన్ని అందచేసి మాట్లాడారు. అకాల వర్షాలతో పట్టణంలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో గట్ల కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలం పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా శాంతియుతంగా జరుపుకోవాలని నార్కట్ పల్లి సిఐ కె నాగరాజు అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే కమిటీ సభ్యులతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎలాంటి గొడవలు, సౌండ్ పొల్యూషన్లు పక్కవారికి ఇబ్బంది పెట్టకుండా జరుపుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత మైక్ సెట్ లో అన్ని బందు చేయాలని తెలిపారు. అదేవిధంగా గణేష్ మండపాల వద్ద పేకాడడం, మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. సిసి రోడ్ల ధ్వంసం చేస్తూ మండపాల ఏర్పాటు చేయకూడదని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్కు ఇబ్బంది కాకుండా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**కొండమల్లేపల్లి:** కుల, మతాలకు అతీతంగా ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని కొండమల్లేపల్లి సర్కిల్ సిఐ కే. ధనుంజయ్ అన్నారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలు చేశారు. గణేషున్ని నెలకొల్పేవారు విద్యుత్, గ్రామ పంచాయతీ, ఫైర్ అనుమతులు తీసుకొని ఆన్‌లైన్‌లో ఆప్లై చేసుకొని ఆ పత్రాలను పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని అన్నారు. అప్లికేషన్లు ఇచ్చిన వారికి గణేష్ మండపాల వద్ద భద్రత ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా అధిక శబ్దాలు వచ్చే విధంగా స్పీకర్లు పెట్టవద్దని, రాత్రి 10 తర్వాత స్పీకర్లు బంద్ చేయాలని అన్నారు. సామాజిక మాధ్యమంలో వచ్చే వదంతులు నమ్మవద్దని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, పోలీస్ సిబ్బంది, శాంతి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చండూరుః** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఏలాంటి అవాంచనీయ సంఘనటలు జరుగకుండా శాంతి యుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చండూరు సర్కిల్ సిఐ వెంకటయ్య అన్నారు. బుధవారం చండూరు పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతి కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటయ్య మాట్లాడుతూ గణేష్ మండపానికి మందస్తుగా సంబందిత శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపం కోసం విద్యుత్ శాఖ వారి అనుమతితో ఎలాంటి షార్ట్ సర్క్యూట్ లేకుండా విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. మండపం వద్ద ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు



మాత్రమే స్పీకర్లు వినియోగించుకోవాలని తెలిపారు. మండపం వద్ద మద్యం, అసభ్యరక నృత్యాలు, చేయరాదని అన్నారు. రాజకీయ పార్టీల పాటలు పెట్టరాదని , రాజకీయాలకు అతీతంగా ఉంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని సిఐ వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎన్. వెంకన్న, కోడి గిరిబాబు, దోటి వెంకన్న, హైమద్, కోమటి వీరేశం , ఎజాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**తుర్కపల్లి:** వినాయక చవితి సందర్భంగా వినాయకుని ప్రతిష్టించే ప్రతి ఒక్క యూత్ వారు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ఏసిపి పి.రమేష్ కుమార్ అన్నారు. బుధవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సూచన మేరకు రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాలు దృఢంగా నిర్మించాలని, కరెంటు షాక్ రాకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వినాయకుని నిమజ్జనం చేసే రోజు ఎట్టి పరిస్థితుల్లో అల్లర్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని, డీజేలు పెట్టరాదని, అత్యవసర పరిస్థితుల్లో 100కి డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎం కొండలరావు, ఎస్సై తకుద్దిన్, పోలీసులు, మండల గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పిఎం జన్మన్ కార్యక్రమం...



**ప్రజాపక్షం/డిండి:** డిండి మండలంలోని గోనబోయినపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పోషణ మాసం, పిఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు ఆహారంగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్లు రేణుకరెడ్డి తెలిపారు. ఆరోగ్యం, సిజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరై, చెంచుల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వీరికి పోషక విలువల గురించి ఆరోగ్యం గురించి వివరించారు. స్త్రీలలో రక్తహీనత కాకుండా నివారించడం కోసం, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ వారికి ఐరన్ మాత్రలు ఇవ్వడం జరిగింది. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మెడికల్ ఆఫీసర్ డా. శైలి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబు, ఎంపిడివో డానియల్, ఐటిడిఏ సిబ్బంది లింగయ్య, పులియ, లక్ష్మయ్య, హెల్త్ సూపర్‌వైజర్ అన్నమ్మ, అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, కార్యదర్శి, ఆశాలు, కిషోర బాలికలు, తల్లులు, చెంచు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దాడి హేయమైన చర్య



**ప్రజాపక్షం/ హాలియా:** వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడి హేయమైన చర్య అని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం ఆదివారం తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే భగత్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఖమ్మం పట్టణం నీట మునిగిడానికి కారణమైందని చెప్పారు. వర్షం కారణంగా తీవ్రంగా నష్టపోయిన బాధితులను పరామర్శించడానికి వెళ్లిన బారాస నాయకులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం మలంగానే వరదలు వచ్చి ప్రజలు వివరంగా నష్టపోయారని విమర్శించారు. ప్రభుత్వం తానిచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా పాఠశాల నిర్మాణం పనులు చేయాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** నాణ్యతతో త్వరగా పాఠశాల అదనపు గదుల నిర్మాణం చేయాలని అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీవన్‌సింగ్‌కు సూచించారు. మోడల్ అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను ఆయన బుధవారం సాయంత్రం పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు , ఎంపిడివో రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఈవో డాకునాయక్,ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## షీటీమ్, కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన




**ప్రజాపక్షం/సూర్యాపేట:** షీటీం, కొత్త చట్టాలపై విద్యార్థులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని షీటీం ఎస్ఐ నీలిమా అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని భవాని నర్సింగ్ కళాశాలలో జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో షీటీం, కొత్తచట్టాలు, సైబర్ నేరాలు, మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నేట్‌ను తమ చదువుల కోసం వినియోగించాలని, సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ మోసాలపై 1930, వేధింపులపై 100 టోల్ ఫ్రీకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో షీటీం ఎఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/గుండాల:** రాష్ట్రంలో సమగ్ర కుల గనన చేపట్టి బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని గుండాల మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గిరికత్తుల శ్రీనివాస్ బుధవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బిసిలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీని బడుగు బలహీన వర్గాల ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ది చెబుతారని ఆయన హెచ్చరించారు.

## మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్, ప్రత్యేక బృందం



**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి:** తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోచంపల్లి మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్‌తో పాటు ప్రత్యేక టీమును ఏర్పాటు చేసినట్లు డిసాస్టర్ మేనేజ్మెంట్ ప్రత్యేక అధికారి భువనగిరి ఎస్‌సీ కార్పోరేషన్ ఎక్సీకుటివ్ డైరెక్టర్ జి.శ్యాంసుందర్ తెలిపారు. బుధవారం ఆయన ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ ఎం.రాములుతో సంయుక్తంగా వార్డు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వర్షాలు కురుస్తున్నందున తీసుకోవలసిన జాగ్రత్త పై సమీక్ష నిర్వహించారు.అనంతరం మున్సిపల్ పరిధిలోని శిధిలావస్థ స్థితిలో ఉన్న ఇళ్లను పరిశీలించి అందులో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత నివాస గృహములకు వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణమాఫీకై కిష్టాపురంలో కుటుంబ నిర్ధారణ సర్వే



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మండలంలోని కిష్టాపురం గ్రామంలో రైతు రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే బుధవారం ఏడీఏ దేవ్‌సింగ్ పరిశీలించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూత కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం రైతు రుణమాఫీ యాప్ ద్వారా వివరాలు నమోదు చేయబడుతాయని తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్ధేశించి తేదీల్లో రైతు కుటుంబ సభ్యులందరి ఆధార్‌కార్డు వివరాలను వ్యవసాయాధికారులకు అందించాలన్నారు. అర్హులైన రైతులందరికి రుణమాఫీ అందుతుందన్నారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, ఏఈవోలు హిమబిందు, షఫి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాలకు పూజలు చేద్దాం

**ప్రజాపక్షం/నల్లగొండః** మట్టి గణేష్ విగ్రహాలకు పూజించి పర్యావరణం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్. టి.పూర్ణచంద్ర, అన్నారు.జిల్లా కలెక్టరేట్ లో కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను విడుదల చేసి మాట్లాడుతూ మట్టి గణేష్ విగ్రహాలను తయారు చేసుకొని , ఇంట్లో నివాస ప్రాంతాలలో మట్టి గణేష్ విగ్రహాలకు పూజ నిర్వహించుకునేందుకు కృషి చేయాలి అన్నారు. ధారణ తొట్టెల నుండి మట్టిని వాడండి మట్టి విగ్రహాలను తయారు చేసి వాటిని తిరిగి ధారణ ట్యాంకుల్లో నిమజ్జనం చేయండి అని పౌరులకు విజ్ఞప్తి చేశారు.అదేవిదంగా పూజలో ఉపయోగించే పువ్వులు మూలికలను కంపోస్ట్ చేయాలని, జీవఅధోకరణం చెందని పదార్థాలను స్వచ్ఛమైన నీటి వనరులలో ముంచవద్దని ఆయన ప్రజలను కోరారు.గణేష్ చవితి2024కి సంబంధించి మట్టి గణేష్ విగ్రహాల ప్రమోషన్ కోసం టిజిపిసిబి అనేక పర్యావరణ చైతన్య కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఏఈఈ బి. శంకర్‌బాబు, ఏఈఎస్‌లు డి.రామకృష్ణ పాల్గొన్నారు.

## భారీ వర్షంతో విద్యుత్‌శాఖకు భారీ నష్టం



**ప్రజాపక్షం/కోదాడః** భారీ వర్షం కారణంగా రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట జిల్లాలో విద్యుత్‌శాఖకు భారీ నష్టం వాటిల్లిందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ముషారఫ్ ఫరూఖీ అన్నారు.వరద ప్రభావంతో దెబ్బతిన్న మండలంలోని రామాపురం, ఎంబీగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లను బుధవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదురుగాలులతో 2127 విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయని, 319 ట్రాన్స్‌ఫార్మర్‌లు చెడిపోయాయని ఆయన పేర్కొన్నారు. నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్లు ముంపుకు గురయ్యాయని యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం కోసం తమ సిబ్బంది అధికారులు అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.పర్యటనలో చీఫ్ ఇంజనీర్ రూరల్ జోన్ భిక్షపతి, సూపరిండెంట్ ఇంజనీర్ ఫ్రాంక్లిన్, డివిజనల్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఆరోగ్య విషయంలో ప్రజలు నిర్లక్ష్యం చేయొద్దని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఏడిపిహెచ్ఓ డాక్టర్ మనోహర్ సూచించారు. బుధవారం పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి, ముక్తాపూర్, శివారెడ్డి గూడెం, జలాల్ పురము ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించి ఆయా కేంద్రాలలో అందిస్తున్న వైద్య సేవలు సమీక్షించి సలహాలు ఇచ్చారు. వర్షాల కారణంగా జ్వరాల సర్వే మందుల పంపిణీ కార్యక్రమంను పరిశీలించారు. ఈ కాలంలో గర్భిణీ స్త్రీలు అంటు వ్యాధుల బారిన పడకుండా తమను రక్షించుకోవాలని సూచించారు. అలాగే ఈ నెలలో ప్రసవానికి ఉన్న గర్భిణీలను గుర్తించి ముందుగానే వారికి ట్యాగ్ చేసిన ప్రసూతి కేంద్రాలలో ఒకటి రెండు రోజులు ముందుగానే చేర్చే ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాలలో జరుగుచున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి ఉద్యోగులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ మీటింగ్ నిర్వహించి వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య సేవలను అందించాలని అలాగే ఎప్పటికప్పుడు మందుల నిల్వలను సరిచూసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించుచున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా మెరుగైన సేవల కోసం ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, సిహెచ్ఓ పోతారెడ్డి, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాని ఆదుకోవాలని మంత్రి, ఎమ్మెల్యేకు అభ్యర్ధన





**ప్రజాపక్షం/రామన్నపేట:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శిధిలమైన నిరుపేద కుటంబం నోముల లింగయ్య ఇల్లు అప్పట్లో ఇందిరాగాంధీ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు ఇది పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. మండలంలోని నీర్నెముల గ్రామంలోనిరుపేద కుటుంబానికి చెందిన నోముల లింగయ్య కుటుంబం తనకు కొంతకాలం క్రితం పక్షపాతానికి గురై లేవలేని స్థితిలో ఉన్నారు. ఇందిరాగాంధీ ఇచ్చిన ఇంటిలో గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబం వీరిది. ఇటీవల ఎడతెరపి లేని లేకుండా కురిసిన వర్షాలకు ఇల్లు కూలిపోయింది. దీంతో ఇంటిలోపల స్లాబ్ పెచ్చులు ఊడి శిధిలావస్థలో ఉంది. ఏ రాత్రి కూలిపోతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంను బాధితులు వేడుకొన్నారు.

## చోరీ కేసులో ఇద్దరు దొంగల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

మహిళను బెదిరించి ఆమె మెడలోని పుస్తేలతాడును దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. ఇతనిపై తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇందులో కీలక నిందితుడు ఈ ఇద్దరే. కొడకండ్ల, శాలిగౌరారం, తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వీరు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు. సూర్యాపేట టౌన్, రూరల్, నకిరేకల్, జనగామ, తొర్రురు, ఆత్మకూర్(ఎస్), కేతేపల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారు. వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన రూ. 1.49లక్షల విలువైన 3.7 తులాల బంగారం, రూ. 3.95 లక్షల విలువైన 13 మోటార్ సైకిళ్లు, చైన్ స్నాచింగ్‌కు ఉపయోగించిన పల్సర్ బైక్‌ను సీజ్ చేశారు. అనంతరం వీరిని కోర్టుకు రిమాండ్ చేశారు. కేసులను చేధించిన సిసిఎస్ సిఐ శివకుమార్, నాగారం సిఐ రఘువీర్ రెడ్డి, సిసిఎస్ ఎస్ఐ శ్రీకాంత్, తిరుమలగిరి ఎస్ఐ సురేష్, కేసును లీడ్ చేసిన సూర్యాపేట డిఎస్‌పి రవిని ఎస్‌పి అభినందించారు.

## బాధితులను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)



ముందు నియోజకవర్గంలో వరదల వలన తెగిపోయినరోడ్లు,చెరువులు,కాల్వలు, ము ని గిన పంటలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలు వేసి రేపు సాయంత్రంలోగానివేదికలుఅందచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ ప్రమీల, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ నాయకుడు వర్కాల సత్తయ్య మృతి బాధాకరం



**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మండలం తాస్కానిగూడెంకు చెందిన బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు వర్కాల సత్తయ్య మంగళవారం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం చాలా బాధాకరమైన విషయం అని మునుగోడు మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం తాస్కానిగూడెంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మృతుడు వర్కాల సత్తయ్య మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ బిఆర్‌ఎస్ నాయకులు బొమ్మరబోయిన వెంకన్న, గుర్రం వెంకట్‌రెడ్డి, కొత్తపాటి సతీష్ , కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్ , బొడ్డు సతీష్‌గౌడ్ , పెద్దగోని వెంకన్న, గోపిడి వెంకట్‌రెడ్డి, వరికుప్పల సురేష్ ,కావలి యాదగిరి, కురుపాటి సుదర్శన్, గోన హరినాదరావు, పున్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్ధిక సహాయం



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ అంతటి స్వామి గౌడ్‌కు ప్రమాదవశాత్తు రెండు కాళ్లు విరిగాయి. ఈ సందర్బంగా అతని కుటుంబానికి రూ.36,227 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతా పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్, గీతా పని వారాల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య గౌడ్, కంఠ మహేశ్వర దేవాలయ మాజీ అధ్యక్షులు పాలకుర్ల సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/హాలియాః** హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి కమిషనర్ గా బాధ్యతగా వ్యవహరించాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానా రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిలు అన్నారు. హాలియా మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రామ్ దుర్గా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారు ఎడవెల్లి నరేందర్ రెడ్డిలు బుధవారం ఎమ్మెల్యేను మాజీ సిఎల్పీ నేతను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న రామ్ దుర్గా రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ తోను స్థానిక కౌన్సిలర్ల తోనూ సమిష్టిగా కలిసి పని చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పడిన హాల్య మున్సిపాలిటీకి కావలసిన నిధులను సమకూర్చేందుకు తమ అన్ని విధాల సహకరిస్తామని ఈ సందర్భంగా వారికి తెలిపారు.

## ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం/మోతె:** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ రసభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాలుగు రోజులుగా ఇండ్లు కూలీన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇండ్లు కూలిపోయిన బాధితులకు నిత్యవసర వస్తువులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య, నాయకులు ఎల్లబోయిన రామ్మోహన్, పద్మ, యాదజమ్మ పాల్గొన్నారు.